

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం,3 ఆగస్టు 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా
8 పేజీలు



# స్నేహితుల దినోత్సవం




**జగ్గంపేట,మేజర్‌న్యూస్** : ఆగస్టు మొదటి ఆదివారం నాడు ఫ్రెండ్‌షిప్ డే జరుపుకుంటారు మరియు ఈ 2025లో ఇది ఆగస్టు 3న వస్తుంది. 1935లో, స్నేహితుల గౌరవార్థం ఒక రోజును అంకితం చేసే సంప్రదాయం యూఎస్‌లో ప్రారంభమైంది. క్రమంగా ఫ్రెండ్‌షిప్ డే ప్రజాదరణ పొందింది మరియు భారతదేశంతో సహా వివిధ దేశాలు కూడా ఈ రోజును జరుపుకుంటారు. అత్యంత ప్రజాదరణ పొందిన మాధ్యమం సినిమా...ఈ సినిమాలలో స్నేహం కోసం రూపొందించిన స్నేహగీతాలు అన్నీ ఆదరణ పొందాయి.

స్నేహానికన్న మిన్నా..లోకాన లేదురా..కడదాక నీడలాగ నిను వీడి పోదురా.. దోస్త్ మేరా దోస్త్..తు హై మేరీ జాన్.. వాస్తవంగా దోస్త్ నీవే నా ప్రాణం.. ముస్తఫా.. ముస్తఫా డోంట్ వర్రీ ముస్తఫా హం హై తుమ్హారే ముస్తాఫా.. పాదమెటు పోతున్నా..పయనం ఎందాకైనా అడుగు తడబడుతున్నా.. తోడురానా..చిన్ని ఎడబాటైనాకంటతడి పెడుతున్నా..గుండెప్రతి లయలోనా.. నేను లేనా..ఏ పుణ్యం చేసానో..నే..నీ స్నేహం పొందాను..నా ప్రాణం నీదైనా నీ చెలిమి ఋణం తీరేనా.. నీకు సేవ సేసేందుకైనా మరు జన్మ కోరుకోనా.. స్నేహానికి చెలికాడా..దోస్తీకి సరి జోడా.. యేల్లేదిగిన పసివాడా ఎన్నటికీ నిను వీడా..ఇలా స్నేహంలో మాధుర్యానికి, స్నేహ బంధానికి అద్దం పడుతూ ఎన్నో పాటలు ప్రజలు గుండెల్లో నిలిచాయి.. ఒకతల్లికి పుట్టకపోయినా..పేగుబంధం కన్న మిన్నగా పెనువేసుకున్న బంధాలు..రక్తం పంచుకుని పుట్టకపోయినా.. నేల రాలిపోయి నింగినెగసినా నిలిచిపోయినబంధాలుఎన్నో..కన్న తల్లిదండ్రుల వద్దకూడా చెప్పలేని భావాలను, బాధలను స్నేహితులకు మాత్రమే చెప్పగలం.. స్వంత సోదరులకు కూడా చెప్పలేని రహస్యాలను సైతం పదిలంగా దాచుకునేది మనస్సుకు నచ్చిన మిత్రుని వద్దనే.. ప్రేమ, ఆనందం, సరదా, సంతోషం, దుఃఖం, కోపం ఇలా ఏభావమైనా వెల్లడించే చనువు ఒక్క స్నేహితుని వద్ద మాత్రమే..ఉంటుంది.. మిత్రుని విజయం తన విజయంగా భావించి సజలాలు వార్షించేవి.. మిత్రుని ఓటమి తన ఓటమిగా భావించి అశ్రుధారలు కురిపించేవి.. స్నేహితుని కన్నులే... దేహాలు వేరు అయినా ఆత్మ మాత్రం ఒక్కటే అనే విధంగా ఆలోచిస్తారు

- తరువాయి 2లో..

## అర్హులందరికి
# అన్నదాత సుఖీభవ

– ఎమ్మెల్యే రాజప్ప,
డిసిసిబి ఛైర్మన్ బాబు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్** : రాష్ట్రంలో అర్హత కలిగిన రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే చినరాజప్ప,డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు)లు తెలిపారు. శనివారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయశాఖ ఏడిఏ ఎన్.దైవకుమార్ అధ్యక్షతన అన్నదాత సుఖీభవ జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగు ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని తెలిపారు. దీనికిముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అన్నదాత సుఖీభవన పథకం ఆవిష్కరణ ప్రతక్ష్య ప్రసారంలో పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏఓ సంజయ్ కుమార్ మాట్లాడుతూ పెద్దాపురం మండలంలో 7815 మంది రైతులకు గాను రూ.5కోట్ల 24లక్షలు, సామర్లకోట మండల పరిధిలో రూ.4 కోట్ల 8లక్షలు

- తరువాయి 2లో..

## అన్నదాత సుఖీభవ..
# రైతులంతా చల్లగుండ

- అన్నదాతల మోముల్లో ఆనంద భాష్పాలు- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రైతాంగం
- కూటమి ప్రభుత్వ హయాంలోనే రైతుల సంక్షేమం – రైతన్న బాగుంటే రాష్ట్రమంతా సుఖ సంతోషాలు
- ఆగస్టు 15లోగా పీఎం ఫసల్ బీమా యోజనకు దరఖాస్తు చేసుకోండి
- ఎమ్మెల్సీ పేరాబత్తుల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం
- పండుగలా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్** : దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం సుఖశాంతుల తో వర్ధిల్లుతుందని కూటమిపార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం ద్రాక్షారామ మార్కెట్ యార్డ్‌లో ఆర్డిఓ అఖిల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారి తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం చేసిందన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో 24 వేల 67 మంది రైతులకు గాను,రూ.16 కోట్ల 8 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింద న్నారు. గతంలో ఏప్రభుత్వము చేయని విధంగా కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలిచింద న్నారు. నియోజవర్గంలో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రి సుభాష్ ముందస్తు చర్యలు చేపట్టడంతో ఏఒక్క

- తరువాయి 2లో..

## ప్రభుత్వ పథకాలను
# సద్వినియోగం చేసుకోవాలి





– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం శాసన సభ్యురాలు, ఎస్టీ కమిటీ ఛైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. రంపచోడవరం మండలం పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి కిసాన్ పథకం ద్వారా రైతులకు 7000 రూపాయలు అకౌంట్లో జమ చేసే కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు, ఎస్టీకమిటీ ఛైర్‌పర్సన్ మిరియాల శిరీషదేవి, రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్‌అధికారి కట్టా సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయుటకు ఉమ్మడి ప్రభుత్వం ఒక సంవత్సరానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసే విధంగా అన్నదాత సుఖీభవ, పి యం కిసాన్ పథకం ద్వారా మొదట విడతగా ఒక్కొక్క రైతుకు 7,000 రూపాయలు గిరిజన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ లో గిరిజన రైతులకు

- తరువాయి 2లో..

# అన్నదాత సుఖీభవ..రైతులంతా చల్లగుండ

మొదటిపేజీ తరువాయి

ఎకరం పంట ఎండకుండా రైతులు లబ్ధి పొందారన్నారు. కాలువల్లో పూడికతీతలుతో పాటు, గట్లు పటిష్టం చేసామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు దిక్కుతోచని స్థితిలో గడిపారన్నారు. రైతాంగం పక్షాన అండగా ఉండి అన్నివేళలా ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ -పిఎం కిసాన్ పథకం కింద రైతాంగానికి రూ.16.84 కోట్లు చెక్కును అందించడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు పంట పెట్టుబడి, సహాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిఎం కిసాన్ పథకం- అన్నదాత సుఖీభవ పథకాలు పేరుతో ఏడాదికి రూ.20 వేలు చొప్పున రైతు ఖాతాల్లోకి మూడు విడతలుగా జమ చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం, రైతు పక్షపాత ప్రభుత్వం అని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. గత వైసిపీ ప్రభుత్వం రైతులకు బకాయి పడ్డ రూ.1600 వేల కోట్లు కూటమి ప్రభుత్వం క్లియర్ చేసిందని, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులకు అన్ని విధాలుగా సహకారం అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత వైసిపీ ప్రభుత్వం కాలువల్లో పూడికలను సైతం తీయలేదని విమర్శించారు. ఒక విజనరీ, అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం ను సమానంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్ల పాటు అధికారంలో ఉంటే దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రంగా చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

సూపర్ 6లో కేవలం ఆడబిడ్డ నిధి పథకం మాత్రమే అమలు చేయాల్సి ఉందని అన్నారు. రామచంద్రపురం ఆర్డీవో అఖిల మాట్లాడుతూ రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (క్రాఫ్ ఇన్సూరెన్స్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆగస్టు 15 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్నందున రైతులతో పాటు కౌలు రైతులు కూడా రూ.76లు ఆన్లైన్, మీసేవ ద్వారా చెల్లించి ఇన్సూరెన్స్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సర్పంచ్ అరుణ, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన వృక్షాలతో పొంచిన్న ప్రమాదం



**కొయ్యలగూడెం రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్ అండ్ బి రోడ్డును ఆనుకుని ఉన్న ఎండిన భారీ వృక్షంతో ప్రమాదం పొంచి ఉన్నదని స్థానిక ప్రజలు భయం ఆందోళనకు గురి అవుతున్నారు. కోయిలగూడెం మండలం దిప్పకాయలపాడు గ్రామం వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ దగ్గర భారీ వృక్షం ఉంది. గుర్తుతెలియని వ్యక్తులు వృక్షం మొదలు గొడ్డలితో నరకడం వల్ల పూర్తిగా చనిపోయింది.

ఆ వృక్షం పూర్తిగా ఎండిపోయి పడిపోయేందుకు సిద్ధంగా ఉంది. దూర ప్రాంతాలకు ఈ రోడ్డు వెంబడి నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్నాయి. ఆటోలు, బస్సులు, బైకులు విద్యార్థులతో స్కూల్ బస్సులు నిత్యం తిరుగుతూనే ఉంటాయి, ఎండిన వృక్షం దగ్గరికి వచ్చేసరికి ప్రజలు ఎప్పుడు కూలిపోతుందోనని భయానికి గురి అవుతున్నారు. దీనికి తోడు చెట్టు వెంబడి ఉప విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ లైన్లు తో విద్యుత్ సరఫరా నిత్యం అవుతుందని చెట్టు విద్యుత్ తీగల మీద పడి మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని ప్రజలు అంటున్నారు. అసలే వర్షాకాలం అవడంతో తుఫాన్లుతో భీకర గాలులు వల్ల పెద్ద పెద్ద వృక్షాలు నేలకు ఒరుగుతున్నాయని ఎండిన వృక్షంతో ప్రమాదం పొంచి ఉన్నదని వెంటనే ఆర్ అండ్ బి,విద్యుత్ అధికారులు చెట్టును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన తర్వాత 90 శాతం సబ్సిడీతో రైతులకు విత్తనాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులకు ఎరువులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గిరిజన రైతులకు వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని రైతులకు సంబంధించిన భూముల్లో మట్టి నమూనాలు సేకరించి మట్టి పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. గిరిజన రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బు జమ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన జీడి పిక్కలు, పత్తి కొనుగోలు చేయించడం జరుగుతుందన్నారు. గిరిజన రైతులు పండించిన పంటలు కోతులు నాశనం చేస్తున్నాయని, కోతులు నివారించే విధంగా సోలార్ పెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలో రైతులకు చెరువులు, చెక్ డాములు, మెయిన్ కెనాల్స్ ద్వారా సాగునీరు అందించేందుకు పూడికతీత చేయించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు గురించి ప్రతి లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. ఏజెన్సీలో ఉద్యానవన శాఖ ద్వారా జీడి మామిడి మొక్కలు రైతులకు చాలా వరకు అందజేయడం జరిగిందన్నారు.

11 మండలాల్లో 40 వేల 57 మంది గిరిజన రైతులకు 28 కోట్ల మూడు లక్షల 59 వేల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి ప్రభుత్వం రైతులకు అందించే డబ్బు వ్యవసాయానికి పెట్టుబడిగా పెట్టి అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ద్వారా ఒక సంవత్సరంలో 20,000 రూపాయలు చొప్పున మూడు విడతలుగా ఏర్పాటు చేసి మొదటి విడతగా 7000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రంపచోడవరం మండలంలో 5,912 మంది గిరిజన రైతులకు 413.89 లక్షల రూపాయలు, మారేడుమిల్లి మండలంలో 3,496 మంది రైతులకు 244.72 లక్షల రూపాయలు, దేవీపట్నం మండలంలో 2,679 మంది రైతులకు 187.53 లక్షల రూపాయలు, చింతూరు మండలంలో 2,757 మంది రైతులకు 192.99 లక్షల రూపాయలు, కూనవరం మండలంలో 1,451 మంది రైతులకు 101.57 లక్షల రూపాయలు, విఆర్ పురం మండలంలో 602 మంది రైతులకు 42.14 లక్షల రూపాయలు, ఏటపాక మండలంలోని 3,022 మంది రైతులకు 211.54 లక్షల రూపాయలు, అడ్డతీగల మండలంలో 5,331 మంది రైతులకు 373.17 లక్షల రూపాయలు, వై.రామవరం మండలంలో 5,156 మంది రైతులకు 360.92 లక్షల రూపాయలు, రాజవొమ్మంగి మండలంలో 5,490 మంది రైతులకు 384.3 లక్షల రూపాయలు, గంగవరం మండలంలో 4,161 మంది రైతులకు 291.27 లక్షల రూపాయలు మొత్తం 40,057 మంది రైతులకు 28 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అమలు పరుస్తున్న ఈ పథకం ఇంటి అవసరాలకు ఉపయోగించకుండా వ్యవసాయానికి ఉపయోగించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రైతులను ఆయన కోరారు.

అనంతరం 28 కోట్ల మూడు లక్షల 99 వేల రూపాయల చెక్కును అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు చెక్కును ఎమ్మెల్యే, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చేతులు మీదుగా అందజేయడం జరిగింది. అదేవిధంగా ఏజెన్సీలో గిరిజన రైతులకు ఉద్యానవన పంటలకు, వరి సాగుకు డ్రోన్ల ద్వారా పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు, స్ప్రేయింగ్ చేసే విధంగా ఆర్కే వివి పథకం ద్వారా తొమ్మిది లక్షల 84 వేల రూపాయల ఖరీదు గల డ్రోను, 7 లక్షల 80 వేల రూపాయల సబ్సిడీతో రైతు వాటా రెండు లక్షల రూపాయలు కట్టిన వై. రామవరం మండలం దాలిపాడు గ్రామానికి చెందిన వి.వెంకట సాయి మొత్తం ఐదుగురికి ఒక డ్రోన్ ఎమ్మెల్యే, ప్రాజెక్ట్ అధికారి చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి రైతులు ధాన్యంతో అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం పరిశీలకులు సిహెచ్ శ్రీనివాస్‌యాదవ్,ముది నారాయణ స్వామి, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పీటిసి సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సావిత్రి, పీహెచ్ఓ దేవదానం, జె. శశి బిందు, కెవికె సైంటిస్ట్ లు వెంగయ్య, రాజేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అధికారులు కె .లక్ష్మణ్, విశ్వనాథ్, సుజాత, శ్రీనివాస్, చక్రధర్, ప్రకృతి వ్యవసాయం శ్రీనివాస్, సత్య దేవి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల దినోత్సవం

మొదటిపేజీ తరువాయి

.. జీవిస్తారు..తన మిత్రుని కష్టాన్ని తన కష్టంగా మిత్రుని బాధను తన బాధగా గుండెల్లో బరువు నింపుకుని స్నేహితుడికి స్వాంతన కలిగించే వాడు నిజమైన స్నేహితుడు.. కష్టంలో ఉన్న క్షణంలో మనకు స్ఫురించే మొదటి వ్యక్తి తండ్రి, సోదరుడు కాదు ప్రాణ మిత్రుడు మాత్రమే.. ఇలా తన జీవితంలో తారసపడిన వ్యక్తి ...స్నేహితుడు సర్వ జన "హితుడు" స్నేహ సామ్రాజ్య చక్రవర్తి. భాస్కర చంద్రారెడ్డి (భాస్కర్ రెడ్డి) అని గత 25 సంవత్సరాలుగా తమ స్నేహ సుగంధం పరిమలిస్తూనే ఉంది అంటారు.. జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత ఆదిత్య యూనివర్సిటీ ప్రెస్ రిలేషన్ ఆఫీసర్. తోటకూర గంగాధర్. వేల వేల తారలెందుకు ఒక్క చంద్రుడు చాలు అని.. "భాస్కర చంద్రుని" స్నేహం చాలు అని తన కవితా ధోరణిలో చమత్కరించారు. ప్రకృతిలో రేయింబవళ్ళు వాటి వాటి ప్రత్యేకతలతో సమస్త జీవకోటికి జీవనాన్ని, సంతోషాన్ని, అందిస్తూ ఉంటాయి.

పగటికి రాజు సూర్యుడు.. భాస్కరుడు, ఆయన రాకతో సుదూరంలో ఉన్న కమలాలు వికసిస్తాయి.. అందుకే భాస్కరుణ్ణి కమల బాంధవుడు అంటారు. రేయికి రాజు చంద్రుడు.. ఆయన ఆగమనంతో దూరంగా ఉండే కలువలు వికసిస్తాయి.. కలువలకు హితుడు చంద్రుడు. అటువంటిది తన సన్నిధినే సమీపంలో సూర్యచంద్రులు ఉంటే ఈ "భాస్కర చంద్రుడు స్నేహం తన జీవితంలో లభించిన వరం.. కాదు కాదు.. ఆదిత్య కుటుంబం అందించిన స్నేహితుడు" అంటారాయన. భాస్కర్ రెడ్డి పుట్టినరోజు డిసెంబర్ 12 సరిగ్గా రాత్రి 12 దాటిన మరుక్షణం గంగాధర్ జన్మదిన శుభాకాంక్షలు తోనే పుట్టిన రోజు వేడుక మొదలవుతుంది.. జులై 03వ తేది గంగాధర్ జన్మదిన వేడుక భాస్కర్ రెడ్డి శుభాకాంక్షలతోనే రోజు ప్రారంభం అవుతుంది.. సెప్టెంబర్- 01 భాస్కర్ రెడ్డి పెళ్లిరోజు, మార్చి 13 న గంగాధర్ పెళ్లిరోజు ఈ స్నేహితులు పుట్టిన రోజు, పెళ్లిరోజు సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటి ఆదర్శంగా జరుపుకోవడం గత రెండు దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది.

ఇరువురు శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి సభ్యులుగా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలో ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు అవుతూ తోటివారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. భాస్కర్ రెడ్డి 20 సంవత్సరాలుగా అయ్యప్ప మాలధారణ చేస్తూ శబరిమల యాత్ర చేయడం ఆయనలో దైవ చింతనకి తార్కాణం.. ఆయన బాట్మింటన్ క్రీడాకారుడిగా పెద్దాపురంలో యువతను ప్రోత్సహిస్తూనే జిల్లా బాట్మింటన్ సెక్రటరీగా పనిచేసి బాట్మింటన్ అభివృద్ధికి అవిరళ కృషి సల్పారు.. శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడుగా లక్షకు పైగా మొక్కలు నాటడం ద్వారా జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు పొందిన గంగాధర్ 30 సార్లు పైగా రక్తదానం చేసి అనేక స్వచ్ఛంద సంస్థల ప్రశంసలు పురస్కారాలు పొందారు.. ఈ విధంగా ఆదర్శ స్నేహితులైన భాస్కర్ రెడ్డి, గంగాధర్ ల ఈ రజతోత్సవ స్నేహ బంధం చల్లని వెండి వెన్నెల స్నేహ కాంతులతో మరింత దృఢంగా ముడి పడాలని.. ఈ స్నేహ గంధం ఇగిరి పోకుండా శతవసంతాల పరిమళాలు వెదజల్లాలని మనమూ ఈ స్నేహితుల దినోత్సవం రోజు శుభాకాంక్షలు తెలియజేద్దాం...

# అర్హులందరికి అన్నదాత సుఖీభవ

మొదటిపేజీ తరువాయి

రైతులకు డిబిటి ద్వారా అకౌంటులో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.వెంకట లక్ష్మీ, ఎంపిడిఓ డి.శ్రీలలిత, పలువురు ప్రజాప్రతినిధులు,తదితరులు రైతులనుద్దేశించి మాట్లాడారు.

పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు, పెద్దాపురం మండల టిడిపి అధ్యక్షులు మరియు సర్పంచ్ మొయిళ్ళకృష్ణమూర్తి, కూటమి నాయకులు ఎలిశెట్టి నాని,సర్పంచ్ తోట రామకృష్ణ, నూనె రామారావు, కందుల విశ్వేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేలంగి వెంకట్రావు,పలువురు కూటమి నాయకులు పలువురు అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు







కాకినాడ,మేజర్‌న్యూస్ : శుక్రవారం స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో 1878 ఆగస్టు 2న జన్మించిన పింగళి వెంకయ్య భారతీయులకు ఒక ప్రత్యేక జెండా ఉండాలని ఇందుకోసం " భారతదేశానికి ఒక పతాకం" అనే గ్రంధాన్నిరచించిఅందులో 30 రకాలైన నమూనాలను రూపొందించారు. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో మధ్యలో రాట్నం గుర్తుతో తయారు చేసిన ఈ పతాకాన్ని తొలుత 1921 విజయవాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో గాంధీ ఎగురవేశారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలను వేసి నమస్కరించారు. ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాట్నం స్థానంలో అశోక చక్రాన్ని చేర్చడం జరిగిందని ఇటువంటి మహోన్నత వ్యక్తి ఆంధ్రుడు కావడం ఇది మన అదృష్టమని తెలుగుజాతి కీర్తి పింగళి వెంకయ్య అని తెలిపారు. ఇటువంటి మహనీయుల గురించి ఆధ్యాపకులే నేటి యువతకు తెలియజేయాలని అన్నారు.కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్ మాట్లాడుతూ మహానుభావుల జయంతివేడుకలునిర్వహించడంమంచి సంప్రదాయ మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ యమ్‌శ్రీనివాస్‌రావు, ఆసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నవ్య మరియు ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

# నూతన పింఛన్‌లు పంపిణీ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** బోడసకుర్రు గ్రామపంచాయితీ పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, కూటమి నాయకులు లబ్దిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం ఈరోజు రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ 20 వేలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలుచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి ప్రత్యేక కృత్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను ,కారాడి నాగలక్ష్మి, ఓలేటి పరమేష్, బస్వాని హేమలావతి, కర్రి భవాని, జనసేన గ్రామకమిటి నాయకులు రోళ్ళ శ్రీను, పంచాయితీ కార్యదర్శి బి.ఆదిశంకరం, గ్రేడ్ ఫైవ్ కార్యదర్శి, దునబోయిన బాబ్జీ, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎన్.వెంకటరమణ, మట్టపర్తి సముద్రం, ఎఎన్ఎమ్ దొంగ ఉమా భవాని, పింఛన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

### సంతూర్ రాయల్ తాజా టీవీ యాడ్‌లో మీనాక్షి చౌధరి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంతూర్ రాయల్ విప్రో వినియోగదారుల సంరక్షణ, కాంతి అనేది ఒక ప్రీమియం సంతూర్ పోర్ట్‌ఫోలియో కిందకి వస్తుంది. అది కొత్త ట్రిపుల్ శాండిల్ ప్యాక్‌ని పరిచయం చేస్తూ దాని చర్మ సంరక్షణ రేంజ్ ని విస్తరించింది. ఈ లాంచ్‌ని మీనాక్షి చౌదరీ అనే నటి టీవీ కమర్షియల్ ద్వారా మద్దతుగా కనిపిస్తుంది. ఈ కొత్త ఆఫర్ మూడు ఉత్పత్తులు అయిన సోప్, సృన్దిల్ వుడ్ ఫేస్ ప్యాక్, శాండిల్ ఫేస్‌క్రీంని ఒక దెగ్గరకి చేరుస్తుంది, మూడు దశల చర్మ సంరక్షణలో భాగంగా మెరుగైన పనితీరుని అందిస్తూ చర్మ సౌందర్యాన్ని పెంచుతూ నల్ల మచ్చలను తగ్గిస్తుంది. ఎంఎస్ పరిశోధన క్లినిక్ నిర్వహించిన క్లినికల్ అధ్యయనం ప్రకారం ఒక వారం రోజుల వాడుక తరువాత మెరుగైన మెరుగుదల చూశామని అని రెజిమెన్ వివరించారు. టాన్ తగ్గడం మాత్రమే కాకుండా నాలుగో వారంలో నల్లమచ్చలు కుడా తగ్గి మంచి కాంతిని గమనించారు. ఈ ఫార్ములాని డెర్మటాలజీ ప్రకారం టెస్ట్ చేశారు. ఇది అన్ని రకాల చర్మాలవారికి సరిపోతుంది.

# అభివృద్ధి, సంక్షేమం మాకు ముఖ్యం

**- తప్పుడు ప్రచారాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు**
**- లేనిపోని ఆరోపణలు మాని అభివృద్ధికి సలహాలు ఇవ్వండి**

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ప్రజలు కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో నెగ్గించిన మాకు అభివృద్ధి సంక్షేమ ముఖ్యమని ప్రజలు తప్పుడు ప్రచారాలు నమ్మే పరిస్థితిలో లేరని, వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలు మాని అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలంగి రవిచంద్ర, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు తోట రజిని అన్నారు. శనివారం మండలంలోని తాడిపూడి గ్రామంలో టీడీపీ కార్యాలయం వద్ద గ్రామ టిడిపి అధ్యక్షులు కూసం పూడి రమేష్ రాజు అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, మీకు ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని, మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి దళితులపై పెట్టిన అక్రమ కేసులు, వారి భూములు లాక్కోవడం వంటి ఘటనలను గుర్తు చేస్తూ ఇవన్నీ మర్చిపోయి నేడు నైతికత గురించి మాట్లాడే హక్కు వైసీపీకి నాయకులకు లేదన్నారు. అలాగే, వైసీపీ పాలన సమయంలో మట్టి, ఇసుక మాఫియా ఎలా పెరిగిందో ప్రజలకు స్పష్టంగా తెలుసునని, 2019 నుండి 2024 వరకూ నదులను ఎలా కొల్లగొట్టారో పూర్తి సమాచారం తమ వద్ద ఉందని వెల్లడించారు. ప్రజలకు నేడు అందుబాటు ధరలకే మట్టి, ఇసుక, మద్యం లభ్యమవుతున్నా, ఆ విషయాల్లో మా నాయకులను విమర్శించేందుకు మీకు హక్కు లేదు అని విమర్శించారు. శాసనసభ్యులు బండారు సత్యానందరావు చేసిన సేవలు ప్రజలందరికీ తెలుసని, ఆయన గురించి



అభివృద్ధి పనుల గురించి మాట్లాడే హక్కు మీకు లేదన్నారు. ప్రజలకు నిజాలు తెలుసన్నారు. అలాగే, వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఆదాయాన్ని మద్యం అమ్మకాల ద్వారా ఎలా వృద్ధి చేసిందో, ఆ లాభం ఎంత ప్రభుత్వానికి వచ్చిందో, ఎంత మంది నేతల జేబుల్లో పడిందో తమ వద్ద పూర్తి లెక్కలున్నాయని పేర్కొన్నారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి చెందిందంటే ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలో అని, మా నాయకుడు కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు, జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు గురించి మాట్లాడే హక్కు మీకు లేదన్నారు. ఇప్పటికైనా ధైర్యం ఉంటే మీ నాయకులు స్థలం, సమయం చెబితే మేమే అక్కడికి వచ్చి బహిరంగ చర్చ చేద్దాం అంటూ సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కూటమి నేతలు గుడెల నాగేంద్ర, మిద్దె గోపాలకృష్ణ, నాగిరెడ్డి సత్యనారాయణ, అంబుల రామకృష్ణ, జోగి ప్రసాద్, మిద్దె పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,80,800/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.78,281/-లు, కేశఖండన ద్వారా రూ.5,800/-, తులాభారం ద్వారా రూ.500/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.25,320/- మొత్తం రూ.2,90,701/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురంలో ఉచిత వైద్య శిబిరం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం అల్లూరి సీతారామరాజు సెంటర్లో అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ మరియు శ్రీకర మల్టీ స్పెషాలిటీ అండ్ రోబోటిక్స్ హాస్పిటల్ రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెదడు, వెన్నుపూస వ్యాధుల నిపుణులు డాక్టర్ పి.వి. చంద్రకాంత్, ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ జి.రోహిత్ కుమార్, జనరల్ మెడిసిన్ డాక్టర్ హర్ష కుమార్ ల పర్యవేక్షణలో సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఈసీజీ, షుగర్, బిపి, వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి 140 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తొలుతగా ఈ శిబిరాన్ని గ్రామ పెద్దలు ముదునూరు వెంకటరాజు, పిఎస్ రాజు లు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ఎడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ కన్వీనర్ గాదిరాజు ప్రసాదరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– మాచినేని రాజేష్, మువ్వా శ్రీనివాస్, దొంతు మంగేశ్వర రావు**




**ఎటపాక, మేజర్ న్యూస్ :** రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, దొంతు మల్లేశ్వరరావు అన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం చోడవరం గ్రామ సచివాలయం వద్ద సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్ ప్రారంభించడం జరిగింది. ముందుగా సొసైటీ చైర్మన్‌గా మాచినేని రాజేష్ పదవీ బాధ్యతలను స్వీకరించారు, సొసైటీ డైరెక్టర్‌లుగా పూసం రాఘవయ్య, రాసాల నరసింహారావు బాధ్యతలను సేకరించడం జరిగింది. అనంతరం సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, వ్యవసాయ అధికారి రమేష్, తహాశీల్దార్ సుబ్బారావు చేతుల మీదుగా రైతులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సొసైటీ చైర్మన్ రాజేష్ మాట్లాడారు.రాష్ట్రంలో అర్హులైన ఒక్కో రైతుకు రాష్ట్రం తరుపున రూ.5 వేలు, కేంద్రం వాటా 2 వేలు కలిపి మొత్తం 7 వేల రూపాయలు అన్నదాత సుఖీభవ'పథకం ద్వారా రైతుల ఖాతాల్లో కూటమి ప్రభుత్వం జమ చేస్తుంది అని, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం అని, పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచి 4 వేల రూపాయలు అందిస్తున్నాము అని, తల్లికి వందనము పథకం క్రింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి పథకం అందించాడం జరిగింది అని, ఆగస్టు 15 తర్వాత మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.

అనంతరం వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు, అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగిస్తోంది అని, గత ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేసింది. కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మొదటి విడతగా 5 వేలు, కేంద్రం 2 వేలు కలుపుకొని 7 వేల రూపాయలు జమచేసి రైతులును ఆదుకుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతి, స్థానిక ఎంపిటిసి కృష్ణకుమారి, గొమ్ముకొత్తగూడెం ఎంపిటిసి పాయం దేవి, బిజెపి మండల అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, టిడిపి ఎస్టీ సెల్ నాయకులు పెనుబల్లి సాయి బాబు, సొసైటీ సీఈఓ దొంతు నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి చందు, తెలుగు యువత జిల్లా నాయకులు నలజాల శ్రీకాంత్, టీడీపీ సీనియర్ నాయకులు, కిలారి వెంకటేశ్వర్లు, నెల్లిపాక యూనిట్ ఇంచార్జి ఏలూరి వెంకన్న, మార్కెటింగ్ కమిటీ మెంబర్ జయమ్మ, బీజేపీ జిల్లా నాయకులు మూడే సతీష్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే

**– మండలంలో రూ 3.843 కోట్లు అన్నదాత సుఖీభవ**

**– ఏఎంసి చైర్మన్ లక్ష్మణరావు**

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** అన్ని వర్గాల ప్రజలఅభివృద్ధి కూటమి ప్రభుతం ద్వారా జరుగుతుందని రంపచోడవరం ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు. శనివారం స్థానిక సచివాలయంలో మండలవ్యవసాయ అధికారి చక్రధర్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 5490 మంది రైతులకు రూ 3 కోట్ల 84 లక్షల 30,000 అన్నదాత సుఖీభవ నగదు ప్రభుత్వంవారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, పేదలకు మూడు గ్యాస్ బండ్లు ఉచితం అమలు చేయడం జరిగింది అన్నారు.అలానే ఆగస్టు 15 నుండి మహిళలకు రాష్టమంతటా నాలుగు రకాల బస్సులలో ఉచితంగా జీరో టికెట్ పై ప్రయాణించవచ్చని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్ది



రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో చక్రధర్, సచివాలయ సిబ్బంది, రైతులున్నారు.

# వీర మహిళల కోరిక మేరకు పద్మశ్రీ థియేటర్‌లో ఫ్రీ షో





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నటించిన చిత్రం "హరిహర వీరమల్లు" విజయవంతంగా ప్రదర్శిస్తున్న నేపథ్యంలో వీర మహిళలు అభ్యర్థన మేరకు కొత్తపేట నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్ శనివారం మధ్యాహ్నం 2గంటలకు రావులపాలెం పద్మశ్రీ థియేటర్ నందు మహిళలు కోసం ప్రత్యేకంగా షో ఏర్పాటు చేయించారు. ఈ షోకి అధిక సంఖ్యలో సుమారు 600 మంది పైగా నియోజకవర్గ మహిళలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వీర మహిళలతో కలిసి కేక కట్ చేసి, మహిళలు అందరినీ పలకరించారు. మన చరిత్ర మరియు హిందూ ధర్మ గురించి సంబంధించి నేపథ్యంలో సాగే చిత్రంగా ఈ చిత్రం ఉంటుంది అని తెలియజేశారు. మా చరిత్ర గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అలాగే వైసీపీ మూకలు పవన్ కళ్యాణ్ మీద అక్కసుతో చిత్రం మీద దుష్ప్రచారం చేస్తున్న కారణంగా మహిళలు కోసం ప్రత్యేకంగా ఈ చిత్రం ప్రదర్శన నిర్వహించడం జరిగింది అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట స్వామి, నియోజకవర్గ వీర మహిళలు దాసరి వంశీ బేగం, గంద్రోతు దుర్గాదేవి, రమాదేవి, వరలక్ష్మి, అరుణ, బండారు బాబీ, అంబటి కిషోర్, గీదా వెంకటేష్, గాయత్రి ప్రసాద్, శరత పవన్, గవర బ్రహ్మాజీ, బొక్కా శ్రీనివాస్, కముజు గంగాధర్, సూరపురెడ్డి సత్య, చేకూరి కృష్ణంరాజు, భావన శివశంకర్, నాగిరెడ్డి మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు

**– ఎపిఇపిడిసిఎల్ ఇఇ ప్రభాకర్**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృధ్వీతేజ ఆదేశాల మేరకు విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు 2025 డిశంబర్ 31 వరకు పొడిగించినట్లు పెద్దాపురం ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ సిఎండి పృధ్వీతేజ ఆదేశాల మేరకు అదనపు లోడును క్రమబద్ధీకరించుకునే విద్యుత్ వినియోగదారులకు ఫీజులో 50శాతం రాయితీ ఇస్తున్నట్లు ఇఇ తెలిపారు. ఈ ఏడాది మార్చి 1 నుంచి జూన్ 30 వరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించడం జరిగిందని, వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు ఈ గడువును 2025 డిశంబర్ 31 వరకు పొడిగిస్తు వెసులుబాటు కల్పించారని, కావున విద్యుత్ వినియోగదారులు అదనపు విద్యుత్ లోడును స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకుని రాయితీలు పొందే అవకాశాన్ని గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇఇ ప్రభాకర్ తెలిపారు. (అదనపు లోడు 1 కిలో వాట్‌కు అసలు ధర 2250, తగ్గింపు ధర 1250) (అదనపు లోడు 2 కిలో వాట్‌కు అసలు ధర 4450, తగ్గింపు ధర 2450), (అదనపు లోడు 3 కిలో వాట్‌కు అసలు ధర 6650, తగ్గింపు ధర 3650) (అదనపు లోడు 4 కిలో వాట్‌కు అసలు ధర 8850, తగ్గింపు ధర 4850), (అదనపు లోడు 5 కిలో వాట్‌కు అసలు ధర 11,050, తగ్గింపు ధర 6050) తగ్గింపు ధరలను సమీప మీ సేవ కేంద్రంలో గాని ఇపిడిసిఎల్ వెబ్‌సైట్‌లో గాని ధరఖాస్తు చేసుకుని, చార్జీలు చెల్లించి అదనపు లోడు క్రమబద్ధీకరించుకోవలసినదిగా ఇఇ ప్రభాకర్ తెలిపారు.

# అన్నదాత సుఖీభవ నిధుల విడుదల పట్ల రైతుల హర్షం

**– టిడిపి మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ నిధులు విడుదల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు ఉన్నారు. శనివారం జడ్డంగి రైతు సేవా కేంద్రములో జరిగిన అన్నదాత సుఖీభవ నిధుల విడుదల రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ల లైవ్ షో కార్యక్రమం రైతులు నాయకులు వీక్షించారు. నిధుల విడుదల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాగణజాల తాతారావ్ మాట్లాడుతూ ఎన్డియే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ ఏటా 20000/- రైతుల ఖాతాలో జమ చేసే పథకం మొదటి విడత 7000/- ఈరోజు జమచేయడం జరిగిందని, నిధులు జమకాని రైతులు రైతు వారి భూమి రికార్డులు, ఈకే వైసి, ఎన్ పీసీ సరిచేయించుకుని రైతు సేవా కేంద్రం లో గ్రీవెన్స్ చేసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయానికి సరైన సమయంలో సాయం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. జడ్డంగి అగ్రికల్చరల్ అసిస్టెంట్ శ్రీనివాస్ రైతు లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి గంగాధర్, చెక్కా పండుబాబు, అనుదీప్, తెడ్ల రాంబాబు, జడ్డంగి టీడీపీ అధ్యక్షుడు కంతపురెడ్డి వీరబాబు మరియు చెరుకుంపాలెం అగ్రికల్చరల్ అసిస్టెంట్ నవీన్ కుమార్, రైతులు ఉన్నారు.

# తెలుగు జాతి కీర్తి శ్రీ పింగళి వెంకయ్య

**-డాక్టర్ బిఈవిఎల్ నాయుడు**

ఆగస్టు 02,2025, శనివారం, లక్ష్మీ నారాయణ నగర్, కాకినాడ.



స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రీ పింగళి వెంకయ్య 149 వ జయంతి ఉత్సవాలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. మన జాతీయ పతాకం మువ్వన్నెల జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా వెంకయ్య వెంకయ్య చిత్రపటానికి డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 1876 ఆగస్టు 2 న జన్మించిన పింగళి వెంకయ్య భారతీయులకు ఒక ప్రత్యేక జండా ఉండాలని ఇందుకోసం" భారతదేశానికి ఒక పతాకం" అనే గ్రంథాన్ని 1916లో రచించి అందులో 30 రకాల నమూనాలను రూపొందించారు. నాటి భారత జాతీయ కాంగ్రెస్ నాయకుల సూచనల ప్రకారం కాషాయం తెలుపు ఆకుపచ్చ రంగులతో మధ్యలో రాట్నం గుర్తు తో తయారుచేసిన ఈ పతాకాన్ని తొలుత 1921 విజయవాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో మహాత్మాగాంధీ ఎగరవేశారు. స్వాతంత్ర్యానంతరం రాట్నం స్తానంలో అశోక చక్రాన్ని చేర్చడం జరిగిందని, ఇటువంటి మహోన్నత వ్యక్తి ఆంధ్రుడు కావడం మన అదృష్టమని, తెలుగుజాతి కీర్తి శ్రీ పింగళి వెంకయ్య అని తెలిపారు.

ఇటువంటి మహనీయుల గురించి అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు క్యాంపస్ ఇన్చార్జ్ ఎన్ మూర్తి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీలో సిమెంటింగ్ పురోగతులపై ప్రత్యేక గెస్ట్ లెక్చర్

గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆదిత్య యూనివర్సిటీ, సూరంపాలెంలో నేడు "అధునాతన సిమెంటింగ్ సాంకేతికతలు: స్లర్రీ డిజైన్ నుండి ఫీల్డ్ అమలు వరకు" అనే అంశంపై పెట్రోలియం టెక్నాలజీ శాఖలో ప్రత్యేక గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామరాజు నీలపల్లి, ఆయిల్ & గ్యాస్ స్పెషలిస్ట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన స్లర్రీ డిజైన్ విధానాలు, ప్రయోగశాలలలో నిర్వహించే సిమెంటింగ్ పరీక్షలు, బలమైన బోర్‌హోల్ సీలింగ్, గ్యాస్ చొచ్చుకుపోవడాన్ని నివారించే ఆధునిక సాంకేతికతలు, ఫీల్డ్ స్థాయిలో అమలు చేసే సవాళ్లు మొదలైన అంశాలపై విద్యార్థులకు లోతైన అవగాహన కలిగించారు. ఇంజినీరింగ్ మరియు పెట్రోలియం టెక్నాలజీ విద్యార్థులు ఈ లెక్చర్‌కి విశేషంగా స్పందించారు.

ఈ కార్యక్రమం విద్యార్థుల పరిశ్రమ అనుసంధానాన్ని పెంచే దిశగా ఉపయోగపడిందని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎస్. రామశ్రీ,,ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఏ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డీన్ క్యాంపస్ లైఫ్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, పెట్రోలియం టెక్నాలజీ శాఖాధిపతి సత్యజీత్ పరిడా, అసిస్టెంట్ ప్రొఫెసర్, వి.వి.శ్రీమన్నారాయణ తెలియజేశారు.



# విద్యార్థులు చిన్నతనం నుండే శాస్త్ర సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి

**- రవళి స్పిన్నర్స్ అధినేత ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్**

**పెరవలి, మేజర్ న్యూస్ :** నేటితరం విద్యార్థిని విద్యార్థులు చిన్నతనం నుండే శాస్త్ర సాంకేతిక అంశాలపై సమగ్ర అవగాహన పెంచుకోవాలని రవళి స్పిన్నర్స్ అధినేత ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. ఆగస్టు 2వ తేదీ శనివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో గల రవళి స్పిన్నర్స్ ఆవరణలో ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా రవళి స్పిన్నర్స్ ఫ్యాక్టరీని సందర్శించడానికి వచ్చిన ఖండవల్లి సర్వోదయ విద్యానికేతన్ విద్యార్థిని విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. విద్యార్థిని విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలంటే సమాజంలో ప్రతి ఒక్క అంశంపై అవగాహన తప్పనిసరిగా నేర్చుకోవాలి అన్నారు నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థిదశ చాలా కీలకమని ఈ దశలో చక్కటి క్రమశిక్షణతో చక్కటి అవగాహనతో చదువుకున్న వారందరూ జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని అందుకు తగినట్లుగా ప్రతి ఒక్క విద్యార్థిని వారి యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మార్గ నిర్దేశం చేయాలని ఆయన అన్నారు. తదుపరి రవళి స్పిన్నర్స్ ఫ్యాక్టరీలో సిబ్బంది పనిచేసే విధానం ఉత్పత్తుల వివరాలు తదితర శాస్త్ర సాంకేతిక అంశాలను విద్యార్థిని విద్యార్థులకు సమగ్రంగా చూపించమని ఆయన తన సిబ్బందిని ఆదేశించారు. రవళి స్పిన్నర్స్ పివో వీరాస్వామి, యూనిట్ మేనేజర్ ఉడత సుబ్రహ్మణ్యం ల ఆధ్వర్యంలో రవళి స్పిన్నర్స్ సిబ్బంది దగ్గర ఉండి సర్వోదయ విద్యానికేతన్ నుండి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు ఫ్యాక్టరీ పని చేసే విధానం సిబ్బంది పనిచేసే విధానం ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులు గురించి సమగ్రంగా వివరించారు. తమ స్కూలు విద్యార్థులకు రవళి స్పిన్నర్స్ ఫ్యాక్టరీ సందర్శనకు అనుమతి ఇచ్చినందుకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వంక రవీంద్రనాథ్ ని స్కూలు విద్యార్థులు అందరూ ఘనంగా సన్మానించారు. రవళి స్పిన్నర్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ తణుకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వంక రాజకుమారి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ విద్యానికేతన్ కరస్పాండెంట్ సైపురెడ్డి గంగాధర రావు (బాబ్జి మాస్టారు), ఉపాధ్యాయులు అబ్బులు, గోవర్ధన్, ప్రమీల, మాణిక్యమ్మ, త్రినాధులు తదితరులు పాల్గొన్నారు.





## నేడు శ్రీ మరిడమ్మ దేవస్థానం వద్ద మహాన్నదానం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఆషాఢ మాస జాతర మహోత్సవాలు 2025 ముగింపు సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటల నుండి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఈ మహాన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని, కావున యావన్మంది భక్తులు, పురప్రజలు, ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించవలసినదిగా ఆమె కోరారు.

## దమ్ము ట్రాక్టర్లు ఫుల్ వీల్స్‌తో రోడ్లపై తిరిగితే ఉపేక్షించేది లేదు

**- డిప్యూటీ ఎంపీడీవో శిరీష**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాలలో వ్యవసాయ పనులు నిమిత్తం ఉపయోగిస్తున్నదమ్ము ట్రాక్టర్లు ఫుల్ వీల్స్‌తో బీటీ, సిసి రోడ్లపై తిరిగితే ఉపేక్షించేది లేదని డిప్యూటీ ఎంపీడీవో శిరీష కొట్టన హెచ్చరించారు. ఈ మేరకు రైతులకు, ట్రాక్టర్ యజమానులకు నోటీసులు జారీ చేయమని అలానే గ్రామాలలో దండోరా వేయించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడ మైనది అన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శిరీష తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు బలవర్ధకమైన ఆహారం

**- అంగన్వాడి సూపర్వైజర్ హసీనా**





**పెరవలి,మేజర్‌న్యూస్:** ముక్కామల గ్రామంలో ఆరుగురు అంగన్వాడి కార్యకర్తలు కలిసి ఆగస్టు రెండో తేదీ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ హసీనా మాట్లాడుతూ తల్లిపాలు అప్పుడే పుట్టిన బిడ్డకు బలవర్ధకమైన ఆహారం అని గర్భిణీలకు, బాలింతలకు మరియు కుటుంబ సభ్యులకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత వివరించారు. ముర్రు పాలు రోగనిరోధక శక్తిని పెంచుతుంది అని ఇన్ఫెక్షన్ లను నివారిస్తుంది అని,పీల్చేకొద్దీ తల్లిపాల ఉత్పత్తి పెరుగుతుంది అన్నారు. తల్లి తన బిడ్డకు పాలిచ్చే కొలది తల్లి బిడ్డ బంధం పెరుగుతుంది అని తల్లికి రక్తస్రావం తగ్గుతుంది అని పలు అంశాలపై వారికి సూపర్వైజర్ హసీనా వివరించారు. ఈ తల్లిపాల వారోత్సవాలు ఈనెల ఏడో తేదీ వరకు పెరవలి మండలంలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలలోనూ నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతా త్రిమూర్తులు, కూటమి నాయకులు నల్ల సురేంద్ర, వేంద్ర వెంకట రామ్మూర్తి ఏఎన్ఎం కనకదుర్గ మహిళా పోలీస్ కుసుమ సుజాత ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు ఏ నిర్మల, ఏ వల్లి, వెంకటలక్ష్మి, సిహెచ్ ప్రమీల, వి విజయ, ఏ ఫణి, ఎం సుబ్బలక్ష్మి, అంగన్వాడిలు, ఆశ వర్కర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగిపోతున్న కూటమి ప్రభుత్వం



**సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వనమాడి కొండబాబు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కొండబాబు స్థానిక 37 వ డివిజన్ నందు పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రం నందు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందని, రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో ఇన్ని లక్షల మందికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సారధ్యంలో కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రహీమ్, మల్లాడి గంగాధరం, మల్లాడి లోకేష్, కొప్పాడి సత్తిరాజు, ఓలేటి సత్య, మల్లాడి లోవరోజు, బొడ్డు రాజు, మాత చిన్న, రేవు సురేష్, నూకరాజు బొమ్మిడి, లంకే మురళి, మైలా శ్రావణి, అద్దంకి మంగాదేవి, బొట్టు దేవిద్రాజు, మల్లాడి దుర్గా ప్రసన్నకుమార్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఆర్ఎంసి వాకర్స్‌కు శుభవార్త

**- ఎంపి సానా సతీష్ బాబు జోక్యంతో వివాదం పరిష్కారం**

**- ఈనెల 10వ తేదీ నుండి యధావిధిగా వాకర్స్‌కు అనుమతి**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ...కాకినాడ నగరంలోని దాదాపు 11నెలల క్రితం ఆర్ఎంసి గ్రౌండ్‌లో వాకింగ్ చేసుకునేందుకు వాకర్స్‌కు అనుమతులను నిరాకరిస్తూ ఆర్ఎంసి యాజమాన్యం కఠినమైన నిర్ణయంతో తీసుకుంది. దీంతో వందలాది మంది వాకర్స్ వాకింగ్ చేసుకునేందుకు సరైన గ్రౌండ్ లేకపోవడంతో పలుమార్లు ఆర్ఎంసి అధికారులు చుట్టూ, జిల్లా కలెక్టర్ చుట్టూ తిరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆర్ఎంసి వాకర్స్ అందరూ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుని కలిసి తమ గోడును వివిపించారు.

ఈ నేపథ్యంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌తోపాటు ఆర్ఎంసి కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ తో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు జరిపారు. దీంతో వాకింగ్ చేసుకునేందుకు వాకర్స్ కు అనుమతి ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్ఎంసి ప్రిన్సిపాల్ అంగీకరించడం జరిగిందని, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలియజేశారు. దీంతో గత 11నెలలుగా మూతపడిన ఆర్ఎంసి మైదానం గేట్లు వాకర్స్ కోసం తెరవనున్నట్లు రాజ్యసభ సభ్యులు ఎంపీ సానా సతీష్ బాబు తెలియజేశారు. ఈనెల 10వ తేదీ నుండి ఆర్ఎంసి మైదానంలో వాకర్స్‌కు వాకింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో పాటు వాకర్స్ కు ప్రత్యేకమైన ఐడిని కూడా జారీ చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు. అంతేకాకుండా గ్రౌండ్ ను మరింత శుభ్రంగా ఉంచుకోవాల్సిన భాధ్యత అందరిదీ దీనికోసం మీ నుంచి మంచి సూచనలు ఆశిస్తున్నానని ఎంపీ పేర్కొన్నారు. రంగరాయ గ్రౌండ్ కేవలం ఓ మైదానమైతే కాదు, వేల మందికి ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రదేశం.

ఇక్కడ వేసే ప్రతి అడుగు నిపుణులైన వైద్యుల మధ్య నడిచే ఒక భరోస లాంటిదని, వాకింగ్ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని మనసుకి ప్రశాంతత , శరీరానికి శక్తి మరియు ఆక్సిజన్ లాంటిదని ఒక క్రీడాకారుడిగా ఈ అవసరాన్ని తాను గుర్తించగలనని తన సూచన పట్ల సానుకూలంగా తక్షణం స్పందించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌కి, రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్‌కి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కానూరు సచివాలయ ఉద్యోగుల బదిలీపై సన్మానం కార్యక్రమం



పెరవలి, మేజర్ న్యూస్ : గ్రామ సచివాలయ సేవల్లో అత్యుత్తమ విధంగా పనిచేసి, తాజాగా బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులందరికీ ఘన సన్మానం కార్యక్రమం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బావన మధుపూర్ణచందు అధ్యక్షత వహించగా, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బావన మధుపూర్ణచందు మాట్లాడుతూ –"గ్రామ అభివృద్ధికి ఈ ఉద్యోగులు చేసిన కృషి మరవలేనిది. సేవలో నిబద్ధత, ప్రజల పట్ల మర్యాదా వ్యవహారం అందరికీ ఆదర్శం," అని తెలిపారు.

తదితర అతిథులు కూడా వీరి సేవలను కొనియాడుతూ, కొత్త స్థానంలో కూడా మరింత విజయం సాధించాలని ఆకాంక్షించారు. సన్మానిత ఉద్యోగులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ, గ్రామ ప్రజల సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, ఎక్కడ ఉన్నా బాధ్యతతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లి ఉద్యోగులకు సన్మానం చేసి, వీరికి స్మృతిచిహ్నాలు అందజేయడమైంది.

# 9న శ్రీ సంతోషిమాత జన్మదినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సూర్యారావుపేట భారతమాత సెంటర్లో ఉన్న శ్రీ సంతోషిమాత ఆలయంలో సంతోషిమాత అమ్మవారి జన్మదిన మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 9న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ కోశాధికారి రత్న ప్రింటింగ్ ప్రెస్ అధినేత చోడవరపు వీరప్రసాద్ తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు మంద ముత్యాల మురళీ శర్మ ఆధ్వర్యంలో జరుగుతోందని వివరించారు. ఆరోజు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు గోపూజతో ఈ విశేష కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అనంతరం 9 గంటలకు భక్తుల సహాయ సహకారాలతో వేద పండితులచే శ్రీ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, పంచకవ్య మహా న్యాస పూర్వకముగా శ్రీ సంతోషిమాత అమ్మవారికి ఉపనిషత్తులతో ఏకాదశ రుద్రాభిషేకము, ఆవుపాలతో అభిషేకము జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు స్త్రీలచే సామూహిక సౌభాగ్య సుహాసిని లక్ష కుంకుమార్చన, హోమములు నీరాజనం మంత్ర పుష్పాలు, చతుర్వేద పారాయణము, మహా ఆశీర్వచనము జరుగుతుందన్నారు. కావున భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కుంకుమ పూజ చేయించుకునే భక్తులు ముందుగా వారి పేర్లను నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. 955373 3936లో సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఆగస్టు 8న శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం రోజున అమ్మవారికి విశేష అలంకరణ జరుగుతుందని సాయంత్రం 6 గంటలకు స్త్రీలచే సామూహిక లలిత పారాయణ ఉంటుందన్నారు.

## ఇద్దరు విద్యార్థులు.. ఒక గురువు...



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** సీతానగరం మండల ప్రాథమిక పాఠశాలను శనివారం నాడు ప్రాథమిక పాఠశాలను బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థులు, ఒక ఉపాధ్యా యునితో వెలవెలబోయింది. పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, ఉపాధ్యాయ క్రమబద్ధీ కరణలో భాగంగా ఇక్కడ ఐదుగురు విద్యార్థులే మిగిలారు. గతేడాది 18 మంది విద్యార్థులుండగా జగ్గంపేట కోనేటి వీధిలో ఉన్నటువంటి పాఠశాల మోడల్ ప్రైమరీ పాఠశాల రావడంతో అందులోకి కొంతమంది వెళ్లిపోయారు. ప్రస్తుతం ఉన్న అయిదుగు రిలో ఇద్దరు ప్రత్యేక అవసరాల గల విద్యార్థులు వీరు పాఠశాలకు రాలేరు. మిగతా ముగ్గురిలో ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడు. కాబట్టి ఇద్దరూ తో నడుపుతున్న ఆ గ్రామంలోని పాఠశాలను తొలగించి ఆ అక్కడ ఉన్న ఇద్దరు పిల్లలను వేరే స్కూలుకి పంపించి ఆ ఉపాధ్యాయులను వంట పనివారిను వేరే స్కూల్ కి ట్రాన్స్ఫర్ చేసి అనవసరంగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టకుండా కాపాడాలని రాబోయే రోజుల్లో ఆ గ్రామంలోని ప్రతి పిల్లవాడు ఆ స్కూల్లో చదివిలాగా ఎవర్నెస్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేసి అక్కడ ఉన్న తల్లిదండ్రులతో మాట్లాడాలని స్కూల్‌ని మరింత ఉపయోగకరంగా ఉండేలాగా చూడాలని అధికారులకు తెలిపారు.

## ఆగస్టు 4న జర్నలిస్టుల డిమాండ్స్ డే జయప్రదం చేయండి




**కాకినాడ,మేజర్‌న్యూస్ :**ఆగస్టు 4వ తేదీన జర్నలిస్టుల డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ వర్కిం గ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీ డబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రాల్లో 4వ. తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద కలెక్టర్‌కు జర్నలిస్టుల డిమాండ్స్‌తొ కూడిన వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, అక్రిడిటేషన్ల జీవో జారీ తదితర జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఫెడరేషన్ ఈ కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. కావున జిల్లాలోని వివిధ పత్రికలు, మీడియా సంస్థలలో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరూ 4వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు







**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం పెద గెద్దాడ సమీపంలో ప్రధాన రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మారేడుమిల్లి మండలం తుర్రుమామిడి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మోటార్ బైక్ పై రంపచోడవరం మండలం సోకులగూడెం గ్రామంలోని బంధువులు ఇంటికి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా మార్గం మధ్యలో కాకవాడ రోడ్డు మలుపులో ప్రమాదానికి గురయ్యారు. ఎదురుగా వస్తున్న వ్యాన్ మోటర్ బైక్‌ను ఢీకొనడంతో సంఘటనా స్థలంలో బుచ్చన్న దొర అనే వ్యక్తి మృతి చెందారు. కాగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరొక వ్యక్తిని రంపచోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం రాజమండ్రి రిఫర్ చేశారు. బుచ్చన్న దొర మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రంపచోడవరం పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్త జనసంద్రంగా వాడపల్లి వెంకన్న క్షేత్రం





**– భక్తవత్సలుడుకు భక్తుల నీరాజనాలు**

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలను అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తదనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. శ్రావణమాసం కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణ మంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. ప్రసాద వితరణ అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం, ఏలూరు, రాజమహేంద్రవరం, గోకవరం విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.64 లక్షల వరకు సమకూరింది.

ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సీఐ విద్యాసాగర్ ఎస్సై ఎస్.రాము తన సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పిహెచ్ డి పొందిన ఆదిత్య ప్రొఫెసర్లకు అభినందన సత్కారం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఇటీవల వివిధ యూనివర్సిటీల నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందిన ప్రొఫెసర్లకు విభాగాధిపతి డా. వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అభినందన సత్కారం జరిగింది. పనిచేస్తున్న డా. పవన్ జొన్నలగడ్డ , అసిస్టెంట్ ప్రొఫెసర్ & కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు మధ్యప్రదేశ్‌లోని రవీంద్రనాథ్ ఠాగూర్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టభద్రత లభించింది. అంతేకాకుండా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డా. ఐ. వెంకట వీరాంజనేయులు మరియు డా. రాజేష్ నెక్కంటి, డా. ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ యూనివర్సిటీ నుండి తమ పి.హెచ్.డి. పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ప్రో ఛాన్సలర్ డా. ఎన్ సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, వైస్ చాన్సలర్ డా.ఎం.బి. శ్రీనివాస్ ప్రో వైస్ ఛాన్సలర్లు డా. ఆదిరెడ్డి. రమేష్ మరియు డా. ఎస్. రమా శ్రీ, రిజిస్ట్రార్ డా. జి.సురేష్ మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, డా. వి. శ్రీనివాస రావు సన్మానించారు. వీరి శిక్షణలో విద్యార్థులు మంచి నాణ్యమైన విద్యను అభ్యసించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమానికి డీన్లు, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు మరియు బోధన సిబ్బంది హాజరయ్యారు మరియు వారి సేవలను కొనియాడుతూ అభినందించారు.

# ‘క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ఇన్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్’పై ముగిసిన ఎఫ్‌డిపి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, కాకినాడలోని ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో “లెవరేజింగ్ అవుట్‌కమ్–బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబిఈ) ఫర్ కంటిన్యూస్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ఇన్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్” అనే అంశంపై వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం ముగింపు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ కె.శ్రీనివాసరావు, ఎన్ఐఈపిఏ, న్యూఢిల్లీ మాట్లాడుతూ “ఇంజనీరింగ్ విద్యా రంగంలో నాణ్యతను పెంచే దిశగా అవుట్‌కమ్–బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబిఈ) ఒక కీలక మార్గం. అధ్యాపకులు తమ బోధనా విధానాలను నిరంతరం మెరుగు పరచుకోవడమే విద్యార్థుల అభివృద్ధికి దారితీస్తుంది. ఈ రకమైన ఎఫ్‌డిపిలతో అధ్యాపకులు ప్రాథమిక అంశాలపై స్పష్టతను పొందుతారు. విద్యాస్థాయిని పెంచేందుకు వీటిని అన్ని సంస్థలు స్వీకరించాలి” అని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జి.వి.ఎస్.ఆర్. దీక్షితులు, వైస్ ప్రిన్సిపల్ (అకడమిక్స్), ప్రొఫెసర్ ఎం.స్వరూపరాణి, వైస్ ప్రిన్సిపల్ (అడ్మినిస్ట్రేషన్), ప్రొఫెసర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు, ప్రొఫెసర్ బి.లీలా కుమారి, ప్రొఫెసర్ కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ, ప్రొఫెసర్ కె.పద్మరాజు, ప్రొఫెసర్ ఏ.ఎం.ప్రసాద్ అతిథులుగా పాల్గొని తమ విలువైన సూచనలు, ఆలోచనలు పంచుకున్నారు. ప్రొఫెసర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు, ప్రొఫెసర్ ఎన్.బాలాజీ గారు, డైరెక్టర్–డిఏఏ, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్–ఇ&ఐసిటి అకాడమీ, జెఎన్‌టియుకె, ప్రొఫెసర్ ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, డైరెక్టర్–డిఏపి ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ బి.లీలాకుమారి ఎఫ్‌డిపి కో–ఆర్డినేటర్‌లుగా వ్యవహరించారు.

## యల్లమిల్లిలో రైతులకు 200 కేజీల మినుములు, కందులు ఉచిత సబ్సిడీ ద్వారా అందజేత



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** యల్లమిల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శిలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని లైవ్ వీక్షించే విధంగా రైతులకు ఏర్పాటు చేశారు. అనంతరం 25 మంది రైతులకు 200 కేజీలు మినుములు, కందులు ఉచిత సబ్సిడీ ద్వారా గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాలోకి ముఖ్యమంత్రి చంద్రబాబు, నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ డబ్బులు వేయడం జరిగిందని రైతు సంక్షేమం కోసం అనునిత్యంపాటుపడే రైతుబాంధవులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూఅని నియోజవర్గంలో నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకురావడమే కాకుండా పుష్కర అంతర్భాగమైన తాళ్లూరు లిఫ్టుకు 52 కోట్ల రూపాయలు సాంక్షన్ చేయించి పనులు కూడా టెండర్లు పిలవడం కూడా జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపూడి వీర వెంకట సత్యనారాయణ, మాదిరేటి కృష్ణార్జున, దేవి శెట్టి బాబ్జి, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీనివాస్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ముర్రిపాలు విశిష్టత ప్రతి ఒక్క తల్లి తెలుసుకోవాలి

**– కానూరు పిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్ తేజశ్రీ**



**పెరవలి, మేజర్‌న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో కానూరు పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ పి.తేజశ్రీ ఆధ్వర్యంలో ముర్రు పాల వారోత్సవాల కార్యక్రమం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తారీకు వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగ ఆగస్టు 2వ తేదీ శనివారం పెరవలి మండలం ఊసులుమర్రు గ్రామంలో సంచార చికిత్స కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు ముర్రు పాలయొక్క ప్రాముఖ్యత వివరిస్తూ ముర్రి పాలు యొక్క విశిష్టత ప్రతి ఒక్క తల్లి తెలుసుకోవాలని అన్నారు, అప్పుడే పుట్టిన శిశువుకు గంటలోపు తల్లి ముర్రుపాలను త్రాగించాలి అని మరియు ముర్రి పాలు త్రాగుటవలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది బిడ్డ రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంచుటకు ముర్రు పాలు ఉపయోగం ఉంటుందని మరియు తల్లికి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అవగాహన కలిగించారు.

సంచార చికిత్స కార్యక్రమంలో బి పి, షుగర్ ఉన్నవారికి పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. తేజశ్రీ, సిహెచ్ ఓ కే. జయమణి, యమ్పి హెచ్ఈఓ. ఏ.రాజమోహన్,సూపర్వైజర్ కే.వి.నాగేశ్వరావు, ఏయన్ ఎం జి. భాగ్యలక్ష్మి, యమ్ యల్ హెచ్ పి బి. జ్యోతి కుమారి, హెల్త్ అసిస్టెంట్ వి.రాజశేఖర్,ఈకార్యక్రమంలో కానూరు ఉసులు మర్రు గ్రామాలకు చెందినఅంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశాలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల మీద నిబద్ధతతో పనిచేసేదీ ఎన్డీఏ కుటమి ప్రభుత్వం

**– జగంపేట మండలంలో 226 మందికి కొత్త పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** :జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏవీఎస్‌చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో భర్త చనిపోయిన భార్యలకు 226 మందికి నూతన పెన్షన్ లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని అయినా ఇచ్చిన మాట కట్టుబడి పార్టీలు కులాలకతీతంగా వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు, తల సేమియా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయలు, సంపూర్ణ వికలాంగులకు 15వేల రూపాయలు పెన్షన్లు ప్రతి నెల ఒకటవ తేదీనే వారి ఇంటికి వెళ్లి అధికారులు ప్రజాప్రతినిధులు అందిస్తున్నారని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో 5 57 మంది మండలంలో భర్త చనిపోయిన మహిళలకు పెన్షన్ ఇవ్వవలసి ఉండగా 226 మందికి కొత్త పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికి కూడా న్యాయం చేసే విధంగా వచ్చే నెలలో పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా ఈ ప్రభుత్వం అందిస్తుందని దానికి నిదర్శనమే జగ్గంపేట నియోజకవర్గంలో బీటీ రోడ్లు, సిమెంట్ రోడ్లు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ బీసీలకు ఆదరణ, ఎస్సీ ఎస్టీలకు ఆదుకునేందుకు అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, భర్త రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎంపీపీ నాగబాబు, మారిశెట్టి భద్రం, జగ్గంపేట, రాజపూడి సొసైటీ చైర్మన్లు బుర్రి సత్తిబాబు, ఉప్పలపాటి బుల్లబ్బ, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో రమేష్, రేఖ బుల్లి రాజు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, కంటే రామారావు, వేములకొండ జోగారావు, సర్పంచ్ లు భూసాల విష్ణుమూర్తి, సర్వసిద్ధి లక్ష్మణరావు, నీలం శ్రీను, పవిత్రమైన ఎంపిటిసిలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా పింఛన్ల సొమ్ము పెంచి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే

**– పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** భర్త చనిపోయిన భార్యకి కూటమి ప్రభుత్వం స్పౌజ్ పెన్షన్లు అందచేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు అధ్యక్షతన ఎంపిడివో కర్రి చంద్రరావు పర్యవేక్షణలో జరిగిన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిధిగాపాల్గొనిమండలంలో 168మంది లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూమాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని,అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీలకతీతంగా వృద్ధులకు,వితంతువులకు4వేల రూపాయలు, వికలాంగులకు 6వేల రూపాయలు,తల సేమియా,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 10 వేల రూపాయలు, సంపూర్ణ వికలాంగులకు 15వేల రూపాయలు పెన్షన్లు ప్రతి నెల ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అధికారులు, ప్రజాప్రతి నిధులు అందిస్తున్నారని అన్నారు. సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ అని జగన్మోహన్రెడ్డి అనుకోవడం ఆయన భ్రమ అన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే



దక్కుతుందన్నారు. తాత్కాలిక సంక్షేమం, శాశ్వత సంక్షేమం అందించేందుకు చంద్రబాబు నాయుడు ఎప్పుడుకృషిచేస్తారని ఎమ్మెల్యేఅన్నారు. ఈ కార్యక్ర మంలో ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కర రావు, పోతుల మోహనరావు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, సొసైటీ చైర్మన్‌లు కంటిపూడిసత్తిబాబు,పాలకుర్తి ఆదినారాయణ, కందుల కొండయ్య చౌదరి, డి శ్రీను,దాపర్తి సీతారామయ్య,ఎంపీడీవో కర్రీచంద్ర రావు, ఎమ్మార్వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**– జగ్గంపేట నియోజకవర్గంలో**

**30 వేల 820 మందికి 20 కోట్ల 81 లక్షలు పంపిణీ**

**– ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యేతో కలిసి రైతులు, ధాన్యాభిషేకం**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గం సంబంధించి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ముందుగా జగ్గంపేట మండలం వ్యవసాయ శాఖ అధికారి ఎస్ నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధాన్యాభిషేకం నిర్వహించారు. అనంతరం 30 వేల 820 రైతుల ఖాతాలో 20 కోట్ల 81 లక్షలు రూపాయలు చెక్ రూపంలో రైతులకు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు సూపర్ సిక్స్ హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకంలో భాగంగా నియోజవర్గం రైతులందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకాశం జిల్లా దర్శిలో రైతుల ఖాతాలో అమౌంట్ జమ చేస్తున్నారని అందులో భాగంగా ఇక్కడ కూడా రైతులందరికీ వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని అన్నారు. రైతుల కోసం ఆధునిక యంత్రాలు తీసుకొచ్చి కుటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అందులో భాగంగా నియోజకవర్గంలో పదికి పైనే డ్రోన్లు అందజేయడం జరిగిందని, అదేవిధంగా ట్రాక్టర్స్, పవర్ టిల్లర్స్, వరి కోత మిషన్లు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని రైతులకు న్యాయమైన విత్తనాలు, పురుగుమందులు అందించేందుకు రైతు సేవా కేంద్రాల్లో యూరియాతో సహా అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. రైతులకు చంద్రబాబు చేస్తున్న మేలుకు ఈ రోజు వారు ధాన్యాభిషేకం చేయడం రైతులపై ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ కడప భరత్ , ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, మారిశెట్టి భద్రం, సొసైటీ చైర్మన్లు బుర్రి సత్తిబాబు, ఉప్పలపాటి బుల్లెబ్బి, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల వ్యవసాయ జగ్గంపేట ఎస్.నరసింహం, కిర్లంపూడి – ఎన్. సుధామాధురి, గండేపల్లి ఆర్.శ్రీరామ్,గోకవరం పి. రాజేశ్వరి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గండేపల్లిలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన ప్రారంభం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ రెడ్ల శ్రీరామ్ అధ్యక్షతన అన్నదాత సుఖీభవ, పి ఎం కిసాన్ ప్రారంభం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడత 7000 రూ అనగా అన్నదాత సుఖీభవ రూ. 5000 పి ఎం కిసాన్ రూ.2000 కలిపి గండేపల్లి మండలంలో 7117 రైతుల కుటుంబాలకు 4.98 కోట్ల రూపాయలు ఈ రోజు వారి యెక్క ఆధార్ కి లింక్ అయిన అకౌంట్ నందు జమ అవుతుందని తెలిజేసినారు. అంతేకాక ప్రకాశం జిల్లా దర్శి లో ఈ విడుదల కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేస్తున్న ప్రక్రియను ప్రత్యక్ష ప్రసారంను గండేపల్లిలో ఉన్నటువంటి అన్ని రైతుసేవా గ్రామాల్లో రైతులకు చూపించడం జరిగింది. అలాగే భూమిలేని కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు జమ చేయి పడుతుందని దానికి ఆ కవులు రైతులు కచ్చితంగా కౌలు కార్డు మరియు ఈ పంటలో నమోదయి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీదార్ మాట్లాడుతూ అన్న దాత సుఖీభవ పథకంలో అనర్హులుగా ఉన్నటువంటి రైతులు తక్షణమే భూమికి ఆధార్ లింక్ ఆ గ్రామం సంబంధించిన గ్రామ రెవిన్యూ అధికారి దగ్గర చేయించుకోవాలని ఈ కేవైసీ చేయించుకున్న తరువాత మరలా గ్రీవెన్స్‌లో పెట్టుకున్న ట్లయితే వారిని అర్హులుగా గుర్తిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు మాట్లాడుతూ రైతుకు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని అందులో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు రాయితీపై ఇస్తున్న కందులు మినుములు మరియు రాగులను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. మరియు అన్నదాత సుఖీభవ అన్నదాత సుఖీభవ ఎవరికైనా పడనట్లయితే మూడో తారీకు నుంచి మరల గ్రీవెన్స్ ఓపెన్ అవుతుందని ఎవరైనా పడినవారు. ఈ గ్రీవెన్స్ నందు నమోదు చేయించుకొని తదుపరి తపాలో వారికి ఈ అన్నదాత సుఖీభవ వర్తించేలా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం లో గ్రామ పెద్దలు నాయకులు రైతులు మరియు గ్రామ వ్యవసాయ నాయకులు మరియు సహాయకులు పాల్గొన్నారు.

### యర్రవరం రైతు సేవా కేంద్రంలో అన్నదాత సుఖీభవ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** యర్రవరం గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు, నాయకులు నీరుకొండ సత్యనారాయణ, టీడీపీ నాయకులు బస్వాప్రసాద్,మైరాలకనకారావు హాజర య్యారు. రైతులకు పొలం గట్లపై వేసేందుకు మినుములు కందుల మినీ పెక్టెట్లను నేతల సమక్షంలో అందజేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు అవసరమైన వ్యవసాయ సలహాలు సూచనలకు రైతు సేవా కేంద్రంవద్ద అధికారులు అందుబాటులోవుంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర్మ ఆర్ఎస్‌కె అధికారులు బి మణికంత, ఎస్ మనోజ్,గంగిరెడ్ల మణికంత, బీసెట్టి ప్రసాద్,వీఆర్వో మణికంత, పలువురు రైతులు కూటమి నేతలు పాల్గొన్నారు.